మతీ నెలమీదనెల నెలమీదనెల ఎన్ని నెలలు పైబడ్డా ఆమెకు మనియార్డరు లేదు. "ఏమండీ అబ్బాయి శాస్త్రిగారూ!" అంటే "నీకు అయిదారు నెలల్లో అబ్బాయి కలుగుతాడు" అని అనడం తప్ప మహాశయుడు ఆమెకు మతీ రో-అసరా కాలేదు: గో-అసరా కాలేదు. పోనీ "ఓడ కాబోలు! ఓడ! ఓడ: ఓడ!" అని గోదావరిమీద మతెన్నిసార్లు పరీక్షించినప్పటికిన్నీ అన్నిసార్లూ శుభాలమ్మకు ఆ చూపు "ఉడుపతికళ" అయి అస్తమించి పోయేని. అస్తమించి పోయేని. అస్తమించి పోయేని!

.... .... .... ... ....

# విధాతృని మోసము

గాడిదల సంఖ్య యభివృద్ధి అవుతూ వున్నదన్నా, గొడారాళ్ళ సంతతి మితిమీరి పోతూ వున్నదన్నా, గొప్పవారి జనాభా తామర తంపరగా పెరిగిపోతూ వున్నదన్నా, అన్నింటికీ కారణం వొకటే. విధాతృని శాసనము. అయితే ఈ శాసనము ఒకరిపట్ల మోసంగాను, ఒకరిపట్ల వికాసంగాను పరిణమిస్తూవుంది.

ఉదాహరణ కొస్తే దూరం మనం వెళ్ళనక్కర్లేదు. చేరువనే దృశ్యం కానవస్తూవుంది—రెండు వెదురు ముక్కలు ఇటొకటి అటొకటి పాతి వాటిమధ్యను చిన్న దోల యమర్చి నెల పురిటి పసిపాపను యందులో బరుండపెట్టి, పచ్చి బాలెంత రాలు కూలిపని చేసుకుంటూ వుంది. నాగరికుల నడుమ ఓ అనాకార.—అనాకార యని భ్రష్టశేశానా? భ్రాశేశానా? ఆమె భర్త యక్కణ్ణే ఆమెతోపాటు పాటుపడుతూ తన భార్యకంటె

యందమైంది మతోర్తు లేదన్నట్టు తట్టపేళ్ళగుండా ప్రేమ దృక్కులు జల్లిస్తూ వుంటేనే ఆమెను అనాకారగా ప్రాశేశానా ? ప్రాశేశానా ?——

ఆమె అనాకార ఎంత మాత్రమూన్నూ కాదు. కాని వొళ్ళంతా అడుసు. కన్నంతా కరువు. "అడుసు త్రొక్కనేల?" అని ప్రశ్నిస్తే వెంటనే "ఆకలి" అని వేయినోళ్ళతో గుండెలు తరుక్కుపోయే పెద్ద అరపు. ముష్టెత్తుకోవడమంటే యిష్టం లేదు ఆ జాతికి. పుష్టిగా శరీరం ఉన్నప్పుడు ముష్టేం ఖర్మం అంటారు వాళ్ళు. అందుచేత ఆ జాతిలో ఆడవాళ్ళూ మగవాళ్ళూ కూడా వొడళ్ళు దాచుకోకుండా పాటుపడి భగవంతునకు ఏపొద్దులెక్క ఆపొద్దు చెప్పేస్తూ వుంటారు.

వాళ్ల నాడు త్రవ్వుతూ వున్న "ప్లన్ట్రెయిన్" నిలువున్నర లోతు గలది. అందులోకి మతో మురుగు కాల్వ నీరు రాకుండా అవతలకు తోడేస్తువున్న "ఎంజన్" తొండం నిలువున్నర ఎత్తు గలది. అడ్డదిడ్డంగా రాళ్ళు, రాపాషాణాలు, ఇటుక, ఇసుక, మన్ను, సున్నం, కర్ర, బుర్ర, కుండ. మండ, మోకు, మేకు, అధికారి, అధికారి సవారీ——ఎప్పటి కదంతా తెమల్నో, ఎవళ్ళనుభవించనో అని తోచేటంతటి చిరకాలం నుంచి జరుగుతూవున్న రణ గొణ ధ్వనిగా ఉంది. కళ్ళారా చూస్తేనేగాని నిజమైన "ఐడియా" ఎవరికిన్నీ రాదు. చాటు లేదు, మాటులేదు, సంచులేదు, సుంచులేదు, గారడీలేదు, కనికట్టుకాదు. ప్రాణాలుగ్గబెట్టక గండ శిలలు తలమీద మోయడం. జబ్బలడిపోయేటట్టు గునపా లుచ్చుకు తవ్వడం,

కనిపిస్తూవుంటే. ఈ జగత్తు అంతా మాయనడం, వేదాంతమని ప్రశ్నించడం, ఇదంతా శుద్ధవెర్రి - మనుష్యుడు తన్ను తాను మోసగించుకుంటూ వున్నాడన్నమాట, ఆలా అనుకుంటే.

* * *

అయినప్పటికిన్నీ గారడీ యంటే జనసామాన్యాని కెంచేతనో మిక్కిలి ప్రీతి. అంత కఠోరంగాను అంత కటకట్లాట గాను వున్న ఆ ఘోర ఘూర్మిక దృశ్యాన్ని కనతి దూరంలో వో దిరిసెనచెట్టునీడను ఓసాహేబు " డోల్‌బజా - డోల్‌బజా " యంటూ మోళీ కడుతూవుంటే వందలకొద్ది ప్రజ ఆబాలగోపాలం సోమారిగా చూస్తూన్నారు. చూస్తూ విస్తుపోతున్నారు. చూచే వాళ్ళ ప్రయోజకత్వం యక్కడ ఏమిన్నీ గోచరించడంలేదు. అంతా ఆ మోళీకడుతూ వున్నవాని దే: ప్రజ్ఞ, ప్రథ, సోకు, చమత్కారం, సైగ, సందర్భం, సమస్య, సమాధానం—

ఆనాడు వాడు చేసిన విద్దెల్లో ఘనమైన విద్య ఇది. ఓ చింకి చదరకొడుతూ—

"గాజాలు తెచ్చాను - గంపలో వుంచాను
తొడుక్కోమని చెప్పవే - ఒడికో ఒడిక !"

అంటూ ఓగవాయి విసరుతూ, ఆ చింకి చదర్నే వీరాంగ వీరణంగా, రుంజ ప్రభంజనంగా మోగించి, చూస్తూవున్న యావన్మంది మనసులూ మోసులెత్తేలాగు చేశాడు. అక్కణ్ణుంచి పళ్ళెం పట్టేడు. ఆ పళ్ళెంతో మళ్ళీ పాడేడు. కాలాన్నిబట్టి చరణం మారుస్తూ, త్రికాల సంధ్యగా వివరించాడు, చుట్టూ తిరిగాడు, చదివాడు.

—* పాట *—

1. పొద్దుకూ కోస్తోంది - ఎద్దాపె సాంబుంపు
సాంబు దెద్దూ దిగితె - వంబరంబేలేదు - అటుకొక్క - ఇటుకొక్క
2. సూర్యున్ని మార్గాయే - మోహం ఉదాజాయే
మోహం వెళ్ళిపోతె - ఖంగారమేలేదు - వదుకొక్క - వదుకొక్క
3. నందె లడిపోతూంది - సాహే బుంతబోడు
సాహేవెళ్లిపోతె - సంసారమేలేదు - లడికో లడికో.

అంటూ ఓమాటు అల్లా మొక్కు, ఓమాటు బిస్మిల్లాఖ్మొక్కు మొక్కాడు.

డబ్బులు, అర్ధణాలు, అణాలు, బేడలు ఇలా నాణ్యవర్షం కురిసిపోతూవుంది. ఆనాడు వాడు పట్టిన పళ్యంలోకి—అంతకూ చల్లని వడగన్నట్టు పడితూలింది యంచుమీదినుంచి మధ్యకు ఒక్క కొత్తకాసు. ఎవరిచేతి ధర్మమో అది? కనిపించింది ఓ పనిమంతురాలు! "ఆపె చేతిలోంచి పడిన డబ్బే అది! ఆపె చేతిలోంచి పడిన కానుకే అది!" అని యందఱూ ఆమెను విచిత్రంగా యభినందించేరు. గారడివాడున్నూ అందఱితోపాటు ఆమెను సగౌరవంగా గమనించేడు. గమనిస్తూ ఆనాణెంపై కెత్తి-

"ఈ రాగివేసినా పెయిగం తల్లికి సలాం! సలాం!
కలకాలం ఆ కాంతకు కనకం సలాం! సలాం!"

అని ఊపాడుతూ ఆడేడు. అంతా నవ్వేరు. ఆ పనిమంతురాలూ నవ్వుకుంది చిన్న చిరునవ్వు.

* * *

మఱో గంటకు పూర్వోక్తపు పనిమంతురాలు "బాచి" దాని మొగుడు "భైరవుడు" ఇద్దఱూ ఊరిచివర తమ గుడిసె ముందు కూరుచుండి ఇద్దరి గరణ కలోసుకు జమాఖర్చు తేల్చుకుంటున్నారు.

భైరవుడు అడుగుతాడు వాచిని "ఓ డబ్బు తరిగి నట్టుందేం ?" అని. బాచి "నీపుట్టంలోంచా ?" అని యడిగింది. భైరవు డుగ్రుడౌతూ "లేదు ! నీగొట్టంలోంచే." బాచి "ఉండరా ! కోపం నేయబోకురా మామా ! గాపకం నేసుకో నీయరా ! అప్పా !" అని మాట నమలి తుదకు తెమలి యిలా చెప్పింది. "ఈ పొద్దు మనం పాటర్ల సరిహద్దులో మోళీ కట్టిన దాడీమియాకు ఓ కాణీ పడేశానురా !" అంది.

"ఎంతపని చేశావే ? వెఱ్ఱిముండా ! ఎప్పు డెళ్ళి చూసి నావే ? ముష్టిముండా ! అది మోళీ ! అది కనికట్టు. కష్టపడి సంపాదించిన కానీ గంగ పాల్జేసినావుగందే అదికిచ్చి. అదంటే నాకు నరికెయ్య బుద్దేస్తది. అలాంటివోడికి నంచీ నిండడంలో నీవు సాయపడ్డావంటే ఏమనుకొనీది ? ఎప్పుడెళ్ళిచూసినావే నాతో చెప్పకుండా ? ఎందుకు తగలేశావే ఓకానీ ! అదుంటే ఈ పొద్దు మందుకైనా మారునుగందే, విందుకైనా వినియో గించునుగందే ! ఎలాదాన్ని యిసిరేసి పారెయ్యగలిగావే ! ఓసి జోగులూ !" అని కళ్ళ నీళ్ళెట్టుకున్నాడు.

అల్లా తల్లడిల్లి పోతూవున్న మగనికేసి చూస్తూ, ఇల్లాలు "సంజపొద్దు కావస్తూందిగందా యని పిల్లాణ్ణి వాళ్ళో పెట్టుకల్లా వెళ్ళాను. అది బాజా ఆ వరసను రోజూ మోగు తూండబట్టే, అది ఆయిమాయి యరపులు అలా అమేషా ప్రతిధ్వనిస్తూ వుండబట్టే మన పుట్టు బుద్ధుల బొఱ్ఱన్న రోజూ అడుకుంటూ నన్ను నా కూలిపని చేసుకోనిస్తున్నాడు గందా యని తెలుసుకున్నాను. ఏం ? ఆ గారడీవాడి కోకాణీపడేస్తే తగునా ? అల్లే బెంగపెట్టుకోబోక !" అంటూ తన వొంటి నంటి

భైరవు డా పసికందు నందిపుచ్చుకుంటూ ఆ చిట్టి కళ్ళను తన పెద్ద కళ్ళతో కప్పుతూ—" ఆడి మోళికి వీడూరుకొన్నా డంటావా ? వీడి కూరుక్కు ఆడు మోళీ కట్టాడంటావా ?" అంటూ హాయి గన్నాడు.

.... .... .. .... ....

# మానవునియొక్క హక్కు బేహక్కులు

ఒక దృగ్విథాన్నుంచి చూస్తే రంగడు అన్నివిధాలా మానవుడు. మరొక దృగ్విధా న్నుంచి వాడే ఆ రంగడే, ఎన్నివిధాల చూచినా వీడు మానవుడా యని అనిపిస్తుంది. రంగని గొంతుక సంకులాగ మోగుతుంది. ఆ గొంతునుండి నుడికారం వెలువడుతూ తోడి మానవుని హృదయం కరగించివేసే సన్నివేశంలో రంగడు మనిషి. గొప్ప వ్యక్తి. గొంతు తప్పించి వాణ్ణి తలపోశామా—" కాళ్ళులేవు, చేతుల్లేవు, వాడు ఏమబ్బా" యని సంశయిస్తాం.

పట్నంలో రోడ్డువార భగవంతుడు గడ్డి మొలిపించే జాగా వాని తివాచీ పఱుపు. వానికి రేడియో అంటే ఏమిటో, టాకి అంటే ఏమిటో, మిఠీమౌసు అంటే ఏమిటో, స్టూడియో హౌసు అంటే ఏమిటో, పోసీ తినే వస్తువుల్లో చపాతీ అంటే ఏమిటో, చక్కెరంటే ఏమిటో కూడా ఎన్నడూ తెలియదు. అస్తమానం ఆకాశంవంక చూస్తూ—" భగవంతుడా ! నీవు చాల మంచివాడవు. నీవు మిక్కిలి దయామయుడవు. నిన్ను కొని